


సభలో మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


# దద్దరిల్లిన కందుకూరు

- రైతు ధర్నా సూపర్ సక్సెస్
- శ్రీశైలం, హైదరాబాద్ రహదారిపై ర్యాలీ
- భారీగా తరలివచ్చిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు
- పాత జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్న కేటీఆర్

బడంగ్‌పేట/కందుకూరు/ఎల్బీనగర్, అక్టోబర్ 5: ఏకకాలంలో రైతులకు రణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు ధర్నా విజయవంతం అయింది. అనుకున్న దానికంటే రెట్టింపు స్థాయిలో రైతులు వచ్చారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి రాకకోసం ఎదురుచూసిన రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.. వారు రాగానే భారీ ఎత్తున స్వాగతం పలికారు. హైదరాబాద్-శ్రైశ్రీలం జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఎక్కడ చూసిన గులాబీ పార్టీ నాయకులు కనిపించారు. సమావేశానికి వచ్చిన నాయకులు, కార్యకర్తలు రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు పోరాడాలని అప్పటి వరకు పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ధర్నా విజయవంతం కావడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు


కందుకూరులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రైతు మహాధర్నాకు భారీ స్పందన వచ్చింది. రైతులకు మద్దతుగా అన్ని వర్గాల ప్రజలు ధర్నాలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నాకు తలివచ్చారు. అందరి మద్దతుతో ధర్నా సక్సెస్ అయింది. మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి, తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీల నుంచి, సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్ల నుంచి రైతు ధర్నాకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మహేశ్వరం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంబోతు రాజు నాయక్, తుక్కుగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మయ్య, శ్రీనివాస్ రాజ్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, జలాల్పూర్ సునీత బాల్‌రాజ్, లలితాజగన్ తదితరులు ఉన్నారు.



ర్యాలీగా వస్తున్న మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు కేటీఆర్. సబితా, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి

## గతాన్ని యాది చేసుకున్న కేటీఆర్

కందుకూరు మండలం పట్ల తనకు ఎంతో సంబంధం ఉందని మంత్రి కేటీఆర్ చెప్పారు. తమకు మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలో వ్యవసాయం పొలం ఉండేదని ఆ పొలంలో కేసీఆర్ అక్కడే ఉంటు పొలంలో బొప్పాయి. పుచ్చపండ్లు పండించే వారని చెప్పారు. తాను వ్యవసాయ పొలానికి వారానికి రెండు సార్లు వస్తుండేవాడినని, చిన్న రోడ్డు ఉండేదని, గ్రామంలో గణేశ్‌రెడ్డిలాంటి ఎంత మందితో సంబంధం ఉండేదని వివరించారు. తన గత చరిత్ర మండలం పట్ల ఉన్న సంబంధం వివరించడంతో సభకు వచ్చిన రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందపడ్డారు. అదే విధంగా సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తీక్‌రెడ్డి ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. కార్యక్రమంలో పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మండల పార్టీ అధ్యక్షుడు జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీస్ చైర్మన్ చంద్రశేఖర్, పాండు, డైరెక్టర్లు ఆనంద్, శేఖర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, బేతు ప్రవీణ్‌రెడ్డి, ఇందిరమ్మ దేవేందర్, సురుసాని రాజశేఖర్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, గోవర్ధన్, పరంజోతి, బాలమణి అశోక్, తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్‌చారి, రాంరెడ్డి, రాజు నాయక్, చంద్రయ్య ముదిరాజ్, తీగల విక్రంరెడ్డి, నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



కందుకూరులో జరిగిన రైతు ధర్నాకు తరలిన మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు



కందుకూరులో రైతు ధర్నాకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు స్వాగతం పలికిన సల్మాన్ రాజు

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

కందుకూరు చౌరస్తాలో శనివారం నిర్వహించిన రైతు బరోసా ధర్నాలో పాల్గొనేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, సీనియర్ నాయకులు సొంటి చంద్రశేఖర్‌రెడ్డి, త్రివేది, వీరన్న యాదవ్, ప్రవీణ్‌చారి, సాయి తదితరులను చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## పోలీసుల అదుపులో బీజేపీ కార్పొరేటర్

మూసీ పరీవాహక ప్రాంతంలో నిర్వాసితుల ఇండ్లను కూల్చివేస్తూ మూసీ సుందరీకరణ చేయడాన్ని నిరసిస్తున్న బీజేపీ కార్పొరేటర్ పవన్‌కుమార్‌ను చైతన్యపురి పోలీసులు శనివారం బీజేపీ పార్టీ కార్యాలయంలో అరెస్టు చేశారు. నాగోలు శుభం కన్వెన్షన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులతో మూసీ సుందరీకరణపై అనుకూలంగా చేపడుతున్న సమావేశాన్ని అడ్డుకుంటారన్న నెపంతో పోలీసులు కార్పొరేటర్ పవన్‌తో పాటు వారి అనుచరులను, బీఆర్ఎస్ నాయకులను కూడా అదుపులోకి తీసుకున్నారు.




## కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 5: శివారు కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. హయత్‌నగర్ పరిధి రాజరాజేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను శనివారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు. - చంపాపేట, అక్టోబర్ 5



స్వర్గీయ గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ రఘుకుమార్, కార్పొరేటర్లు బండారు మనోహర్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, దర్శన్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, అధికారులు. - బడంగ్‌పేట






దిల్‌సుఖ్‌నగర్‌లోని అనిబీసెంట్ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీసాయి డిగ్రీ, పీజీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న ప్రిన్సిపాల్ రాజవల్లి, అధ్యాపకులు, విద్యార్థినులు

# పూల సింగిడి


తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలను దిల్‌సుఖ్‌నగర్‌లోని సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాల, అనిబిసెంట్ మహిళా డిగ్రీ కళాశాల, అవంతి డిగ్రీ, పీజీ కళాశాల, ఐడీఎల్ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీసాయి డిగ్రీ, పీజీ కళాశాల, న్యూ నోబుల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థినులు వైభవంగా జరుపుకొన్నారు. - మలక్‌పేట, అక్టోబర్ 5



దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో..



దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడీఎల్ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో అధ్యాపకులు, విద్యార్థినులు



దిల్‌సుఖ్‌నగర్‌లోని న్యూ నోబుల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రేమలత, ఇన్‌చార్జి చంద్రయ్య, అధ్యాపకులు, విద్యార్థినులు